

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త


## క్యాన్సర్ బాధితునికి అండగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

### - రూ.5.09 లక్షల ఎల్‌ఓసీ అందజేత



**నెల్లూరు, మే 13, ప్రభాతవార్త-వైద్యం** తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు అండగా నిలవడంలో తాను ఎప్పుడూ ముందుంటానని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నిరూపించారు. దగదర్తి మండలం చెన్నూరు గ్రామానికి చెందిన వింజం సుబ్బానాయుడు అనే వ్యక్తి గత కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉండటంతో వైద్య ఖర్చుల నిమిత్తం బాధితుడు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆశ్రయించారు. దీనిపై తక్షణమే స్పందించిన ఎంపీ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.5,09,000 విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్‌ను మంజూరు చేయించారు. ఈ సహాయ పత్రాన్ని బాధితుడికి అందజేస్తూ మెరుగైన వైద్యం పొంది త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆపద సమయంలో తమకు అండగా నిలిచిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి బాధితుడు సుబ్బానాయుడు, వారి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## చంద్రబాబు తుమ్మలపెంట పర్యటనకు పక్కాగా ఏర్పాట్లు



**నెల్లూరు కలెక్టరేట్, మే 13, ప్రభాతవార్త** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తుమ్మలపెంట పర్యటనకు పక్కాగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు. బుధవారం ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ జిల్లాస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 19న కావలి మండలం తుమ్మలపెంట గ్రామంలో నిర్వ హించే "మత్స్యకారుల సేవలో" కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారని, ఇక్కడ నుంచి మత్స్యకారుల బ్యాంకు ఖాతాలకు ఆర్థిక సహాయం నగదును జమ చేస్తారని చెప్పారు. ఆయా శాఖల అధికారులకు కేటాయించిన విధులను సమర్థవం తంగా నిర్వహించాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. తుమ్మలపెంట వద్ద హెలీప్యాడ్, బహిరంగ సభ, పార్కింగ్, మంచినీటి సౌకర్యం మొదలైన ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. సీఎం బహిరంగ సభ ప్రదేశాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. బుధవారం ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ జిల్లా స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 19న కావలి మండలం తుమ్మలపెంట గ్రామంలో నిర్వహించే "మత్స్యకారుల సేవలో" కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారని, ఇక్కడ నుంచి మత్స్యకారుల బ్యాంకు ఖాతాలకు ఆర్థిక సహాయం నగదును జమ చేస్తారని చెప్పారు. ఆయా శాఖల అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. తుమ్మలపెంట వద్ద హెలీప్యాడ్, బహిరంగ సభ, పార్కింగ్, మంచినీటి సౌకర్యం మొదలైన ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. సీఎం బహిరంగ సభ ప్రదేశాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.

## భవన నిర్మాణాలు, లేవుట్లుకు అనుమతులు సులభతరం

**కమిషనర్ వైఓ.నందన్**



**నెల్లూరు కార్పోరేషన్, మే 13 ప్రభాతవార్త :** భవన నిర్మాణాలు, లేవుట్లకు సంబందించిన అనుమతులు ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం మరింత సులబతరం చేసినట్లు నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ.నందన్ తెలిపారు. కార్పోరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక సిబ్బంది లైసెన్స్ టెక్నికల్ పర్సన్లకు ఏపీ పట్టణాభివృద్ధిశాఖ ప్రవేశపెట్టిన ఏపీడీపీఎంఎస్ 2.0ఆన్‌లైన్ విదానంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఏపీడీపీఎంఎస్ సాఫ్టిక్ డైరెక్టర్ సంధ్యా, ప్రసాద్, సంజయ్ బృందం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కొత్త విధానంలోని ముఖ్యాంశాలను విపులంగా వివరించారు. తాజా ఆన్లైన్ విధానం ద్వారా ఇళ్ళు, అపార్మెంట్లు, వాణిజ్య భవనాలు నిర్మాణాలకు సంబంధించిన అనుమతులను సులభంగా దరఖాస్తు చేసి వేగంగా పొందచ్చుని తెలిపారు. అలాగే భూములను ప్లాట్లుగా విభజించి విక్రయించేందుకు అవసరకమైన లేవుట్లు అనుమతులను కూడా ఆన్‌లైన్ ద్వారానే పొందే విదంగా వ్యవస్థను రూపొందించినట్లు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఏపీడీపీఎంఎస్ 2.0ద్వారా నిర్మాణ లేవుట్లు అనుమతులు జారీ ప్రక్రియ మరింత పారదర్శకంగా వేగవంతంగా మారిందన్నారు. ప్రజలు కార్యాలయాలు చుటూట తిరగాల్సిన అవసరం లేకుండా అన్‌లైన్ ద్వారానే ధరఖాస్తు నుంచి అనుమతి పొందవచ్చునన్నారు. దీంతో సమయం ఆదా అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిడిటిపి మధుకుమార్, సిటీ ప్లానర్ రఘునాథ్ రావు, ఆర్‌డి ఆఫీస్ టిపిఓ పవన్‌కుమార్, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు, ఎల్‌టిపిలు సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలు- తెప్పోత్సవం ఏర్పాట్లు

**పరిశీలించిన అధికారులు**



**బుచ్చి మే 13 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి తెప్పోత్సవానికి సంబందించిన ఏర్పాట్లను నదిలో వేస్తున్న కట్టలను ఆలయ ఇఒ ఆర్వభూమి శ్రీనివాసులు రెడ్డి, ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా పరిశీలించారు. తెప్పోత్సవానికి వేలాది రానున్న భక్తులకు అన్ని సౌకర్యాలును కల్పించే విషయంగా క్షుణ్ణంగా పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, మే 13, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి బుధవారం సాయంత్రానికి 0 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 53.667 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్‌ఎఫ్‌సికి 0, ఎన్‌ఎఫ్‌సికి 50, పెన్నా డెల్టా 2500 క్యూసెక్కు ల వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 96.966 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# చరిత్రలో నిలిచిపోయేలా నెల్లూరు మహానాడు

**కిసాన్ సెజ్ వేదికగా టీడీపీ పండుగకు యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు**
**పక్కా వ్యూహంతో కమిటీలకు అగ్రనేతల దిశానిర్దేశం**
**ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తాం: మంత్రి నారాయణ వెల్లడి**







**కొడవలూరు, మే 13 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక వార్షిక ఉత్స వం"మహానాడు"కు నెల్లూరు జిల్లా ముస్తాబవుతోంది. చరిత్రలో నిలిచిపోయేలా, పార్టీ కేడర్‌లో నూతనోత్సాహం నింపేలా ఈనెల 27, 28, 29 తేదీల్లో కిసాన్ సెజ్ వేదికగా ఈ వేడుకలను నిర్వహించనున్నారు. నెల్లూరు జిల్లాలో తొలిసారిగా జరుగుతున్న ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు శరవేగంగా అడుగులు వేస్తున్నాయి. బుధవారం కిసాన్ సెజ్ ప్రాంగణంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాట్లను మంత్రులు, అగ్ర నేతలు సమీక్షించారు. జిల్లాకు దక్కిన గౌరవం సమావేశం **అనంతరం పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు.** పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ నెల్లూరు జిల్లాలోని కిసాన్ సెజ్‌ను మహానాడు వేదికగా నిర్ణయించడం జిల్లాకు దక్కిన గౌరవమని పేర్కొన్నారు. టీడీపీ చరిత్రలోనే ఈ మహానాడు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎక్కడా చిన్న లోటుపాట్లు లేకుండా, పక్కా వ్యూహంతో ముందుకు సాగుతున్నామని, యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేస్తున్నామని వివరించారు. అందరినీ సమన్వయపరుచుకుంటూఈ వేడుకను దిగ్విజయం చేస్తామని నారాయణ స్పష్టం చేశారు. కమిటీలకు దిశానిర్దేశం సన్నాహక సమావేశంలోరాష్ట్ర పార్టీ మాజీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ప్రస్తుత అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కలిసి మహానాడు నిర్వహణకు సంబంధించిన వివిధ కమిటీల కన్వీనర్లు, కోకన్వీనర్లు, సభ్యులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. విభాగాల వారీగా బాధ్యతలను కేటాయించి, సమయపాలన పాటిస్తూ పనులు పూర్తి చేయాలని సూచించారు. అంతకుముందు మంత్రుల బృందం మహానాడు ప్రాంగణాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, సభాప్రాంగణం, వాహనాల పార్కింగ్, భోజన వసతి వంటి అంశాలపై అధికారులకు, పార్టీ నేతలకు పలు సూచనలు చేశారు. జన సమీకరణపై ప్రత్యేక దృష్టి సన్నాహక సమావేశం అనంతరం ఉమ్మడి నెల్లూరు జిల్లా ప్రజాప్రతినిధులు, మంత్రులు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. జనసమీకరణ, వసతి, రవాణా, ట్రాఫిక్ నియంత్రణ, తాగునీరు, పారిశుధ్యం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. మహానాడుకు హాజరయ్యే ప్రతి కార్యకర్తకు, అభిమానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆత్మీయ ఆతిథ్యం ఇవ్వాలని నిర్ణయించారు. పాల్గొన్న ప్రముఖులు: ఈ కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కిలారి రాజేష్, జిల్లా పార్టీ అధ్యక్షుడు బీదా రవిచంద్ర, మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, ఎన్ఎండీ ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి, నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, మండపల్లి రాంప్రసాద్ రెడ్డి,కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్, అనిత, సీఎమ్ ప్రోగ్రామ్ కోఆర్డి నేటర్ మంతెన సత్యనారాయణ రాజు పాల్గొన్నారు. మాజీ మంత్రి తాళ్ళపాకరమేష్‌రెడ్డి, ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, ఎమ్మె ల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి, కావ్యా కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, పాశం సునీల్ కుమార్, కురుగొండ్ల రామకృష్ణ, ఇం టూరి నాగేశ్వరరావు,పులివర్తి నాని,రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు.





## సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన

**ఎంపి వేమిరెడ్డి, ఎమ్మెల్యే దగుమాటి**





**కావలి, మే 13 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం, తుమ్మలపెంటలో మే 19వ తేదీ నిర్వహించనున్న మత్స్యకారుల భరోసా సభలో సిఎం నారా చంద్రబాబు నాయుడు పాల్గొని మత్స్యకార కుటుంబాలకు ప్రభత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించనున్నారు. ఈసభవేధికకు ఏర్పాట్లు హెలిప్యాడ్స్, పార్కింగ్ ప్రదేశాలు, ప్రజల రాకపోకలకు సంబంధించిన ఏర్పాట్లును పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రబాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి కలసి బుధవారం పరిశీలించారు. ఈ సభ విజయవంతం కావడం కోసం ప్రతి విషయాన్ని సమగ్రంగా పరిశీలిస్తూ అధికారులకు సూచనలు, సలహాలు చేశారు. ఏంపి వేమిరెడ్డి ప్రబాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్య ఇస్తున్నారని తెలిపారు. వారికి ఆర్థిక భరసా కల్పించే దిశగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తొందన్నారు. తుమ్మలపెంటలో జరగనున్న ఈసభ మత్స్యకారుల జీవితాల్లో మరింత నమ్మకం కలిగించే కార్యక్రమంగా నిలుస్తుందని తెలిపారు. సభా ప్రాంగణంలో ఎలాంటి లోపాలు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సభకు విచ్చేసే ప్రజలకు, అధికారులకు, మత్స్యకారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళితో వ్యవహరించాలని తెలిపారు. హెలిప్యాడ్ ప్రాంతంలో భద్రతా చర్యలు కట్టుదిట్టంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా భారీగా ప్రజలు తరలివచ్చే అకవాశం ఉన్నందున వారితో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృతగ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పార్టీ నాయకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జనగణన అధికారికి ప్రజలు సహకరించండి:కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మే 13 ప్రభాతవార్త :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్దేశాల మేరకు నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న జనగణన 2027 కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించి ఇంటికి వచ్చిన జనగణన అధికారికి తమ కుటుంబానికి, గృహానికి సంబంధించిన పూర్తి వివరాలను అందజేయాలని కమిషనర్, ప్రిన్సిపాల్ సెన్సస్ ఆపీసర్ వైఓ.నందన్ సూచించారు. కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో బుధవారం విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటుచేసి కమిషనర్ మాట్లాడుతూ నగరవ్యాప్తంగా 1273జనగణన విభాగాలుగా నిర్దేశించి వాటికి అధికారులను కేటాయించామని, వారిపై పక్యవేక్షకులుగా 231మందిని నియమించామని తెలిపారు. ఈనెల 1నుంచి 30వరకు జరగనున్న గృహ గణన, జనగణన కార్యక్రమం నిర్వహణ కోసం ఇంటికి విచ్చేసి అధికారులకు గృహానికి సంబధించిన పూర్తి వివరాలను అందజేసేందుకు అనుమతించి పూర్తిస్తాయిలో సహకరించాలని సూచించారు. జనగణన 1948 చట్టం ప్రకారంగా వివరాల్లో గోప్యత పాటించడం తప్పుడు వివరాలను అందజేయడం అధికారితో దురుసుగా ప్రవర్తించడం తదితర చర్యలపై చట్టపరంగా శిక్షార్హులు అవుతారని కమిషనర్ తెలిపారు. గృహ గణన జనగణన కార్యక్రమంలో భాగంగా గృహాలపై గుర్తింపు నెంబర్‌ను వేసేందుకు తప్పనిసరిగా అనుమతించాలని, ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈకార్యక్రమాన్ని విజవయంతంగా పూర్తి చేసేందుకు ప్రజలందరూ సహకరించాలని కమిషనర్ సూచించారు.

## మత్స్యకార భరోసా, మహానాడు కార్యక్రమాలను విజయవంతం చేయాలి పార్టీ శ్రేణులకు

**ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి పిలుపు**



**కావలి, మే 13 ప్రభాతవార్త :** మే 19న జరిగే మత్స్యకార భోరసా 27, 28, 29తేదీల్లో జరుగు మహానాడు కార్యక్రమాలను విజవయంతం చేయాలని ఎమ్మెల్యే వెంకట క్రష్ణారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కావలి టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశాన్ని బుధవారం జరిగింది. కార్యక్రమాల నిర్వహణ, ప్రజల భాగస్వామ్యం, పార్టీ శ్రేణుల సమన్వయం తదితర అంశాలపై ఎమ్మెల్యే చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కావలి రూరల్ మండలంలోని తుమ్మలపెంటలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా మత్స్యకార భరోసా కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమ ద్వారా వేలాది కుటుంబాలకు ఆర్తిక భరోసా అందుతుందని పేర్కొన్నారు. రాచర్లపాడు, ఇఫ్కోకిసాన్ సెజ్‌లో జరగనున్న రాష్ట్ర స్తాయి టిడిపి మహానాడు నిర్వహణ జిల్లాకు రావడం అదృష్టమని తెలిపారు. సిఎం జిల్లాపై ప్రత్యేక విశ్వాతంతో అవకాశం కల్పించారని తెలిపారు. రాబోయే 15రోజుల్లో పార్టీ కార్యకర్తలు పూర్తి స్తాయిలో ప్రజల్లోకి వెళ్ళి కార్యక్రమాలపై విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. మహానాడులో కనీసం 60వేల మంది కార్యకర్తలు పాల్గొని నియోజకవర్గం సతాత చాటాలని పిలుపునిచ్చారు. మహానాడు సందర్బంగా పట్టణ, రూరల్, గ్రామాలను పార్టీ జెండాలు, బ్యానర్లు విద్యుత్ అలంకరణలతో సుందరంగా తీర్చి దిద్దాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధికి సిఎం చేస్తున్న కృషిని ప్రజల్లోకి తీసుకెళ్ళాలని పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కష్టపడాలని అన్నారు. సమావేశంలో పలువురు పార్టీ నాయకులు మాట్లాడుతూ మహానడు మరియు భరోసా కార్యక్రమాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు సిద్దంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## మహానాడు భద్రతపై ఉన్నతాధికారుల సమీక్ష

**: ట్రాఫిక్, పార్కింగ్, చెక్‌పోస్టులపై ప్రత్యేక దృష్టి**
**: డీఐజీలు పకీరప్ప, సత్య ఏసుబాబు నేతృత్వంలో కీలక సమావేశం**



**కొడవలూరు, మే 13 ప్రభాతవార్త:** మండలంలోని రేగడిచెలిక వద్ద ఇఫ్కో కిసాన్ సెజ్ ప్రాంగణంలో నిర్వహించనున్న మహానాడు-2026 కార్యక్రమానికి సంబంధించి భద్రతా ఏర్పాట్లపై ఉన్నతస్థా యి పోలీసు అధికారులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇఫ్కో అడ్మిన్ భవనంలోని కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన ఈ సమావేశంలో డీఐజీ లా అండ్ ఆర్డర్ పకీరప్ప, డీఐజీ రైల్వేస్ సత్య ఏసుబాబు, నెల్లూరు జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల, ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు పాల్గొన్నారు. అనంతరం అధికారులు ఇఫ్కో కిసాన్ సెజ్ ప్రాంగణాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, పార్కింగ్ జోన్లు, ప్రజల రాకపోకల కోసం ఏర్పాటు చేసిన అప్రోచ్ రూట్లు, ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్లు, చెక్‌పోస్టులను పరిశీలించారు. తర్వాత జరిగిన సమావేశంలో మహానాడు బందోబస్తు కోసం నియమించిన పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ డీఐజీలకు పరిచయం చేశారు. కార్యక్రమాన్ని ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి అధికారికి కేటాయించిన బాధ్యతలు, విధులు, సమన్వయ చర్యలపై విస్తృతంగా చర్చించారు. భారీ సంఖ్యలో ప్రజలు, వాహనాలు రానున్న నేపథ్యంలో ట్రాఫిక్ డైవర్షన్లు, పార్కింగ్ ఏర్పాట్లు, హోల్డింగ్ పాయింట్లు, జాతీయ రహదారులపై ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేపట్టనున్న చర్యలను జిల్లా ఎస్పీ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ చెక్‌పోస్టులు, వాహనాల తనిఖీలు, భద్రతా పర్యవేక్షణ చర్యలపై కూడా సమగ్ర సమాచారం అందించారు. బందోబస్తు విధులకు వచ్చే సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులు ఆదేశించారు. పోలీసు సిబ్బంది డిప్లాయ్‌మెంట్ మొత్తం ఈడిప్లాయ్‌మెంట్ పోర్టల్ ద్వారా నిర్వహించాలని సూచించారు. అలాగే బందోబస్తుకు వచ్చే అధికారులు, సిబ్బందికి ఆహారం, వసతి ఏర్పాట్లు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమ ప్రాంగణంలో సీసీటీవీ పర్యవేక్షణ, డ్రోన్ సర్వేలెన్స్, రియల్‌టైమ్ మానిటరింగ్ వ్యవస్థలను సమర్థంగా వినియోగిస్తూ ప్రజలకు అసౌకర్యం కలగకుండా భద్రతా చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సౌజన్య, ఎస్‌బీ డీఎస్పీ ధీరజ్ వినీల్, అన్ని సబ్‌డివిజన్ డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉదయగిరిలో వైసీపీ నాయకులు నిరసన



ఉదయగిరి, మే 13, ప్రభాతవార్త  మండల కేంద్రమైన ఉదయగిరి వైఎస్సార్ విగ్రహం వద్ద బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు మాట్లాడుతూ ఉదయగిరి వైఎస్సార్‌సీపీ యూత్ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నిరసన కర్నూలు నగర జిల్లా యువజన నాయకులు బాలు పట్ల పోలీసులు వ్యవహారించిన తీరుపై నిరసన రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడకుండా ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం



ఉదయగిరి, మే 13, ప్రభాతవార్త మండల పరిధిలోని గండిపాలెం గ్రామంలో బుధవారం సాయంత్రం ఉదయగిరి సబ్ ఇన్‌స్పెక్టర్ ఎస్.మహేంద్ర గ్రామస్తులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలపై జరిగే నేరాల గురించి వివరిస్తూ పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆక్వా ఫీడ్ ధరలు తగ్గించాల్సిందే  కాకాణి

**- ఆక్వా రైతుపై ఫీడ్ ధరల పిడుగు**
**- అప్సడా చట్టాన్ని కాలరాసిన కూటమి ప్రభుత్వం. ఆక్వా రైతుల కష్టం.. టీడీపీ దోపిడీ.**
**- మండిపడ్డ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి**
**- పెంచిన ఫీడ్ ధరలను వెంటనే తగ్గించాలి.**

**నెల్లూరు, మే 13, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్రంలో ఆక్వా రైతులను నిలువునా దోచుకునేందుకు కూటమి ప్రభుత్వం ఫీడ్ కంపెనీలతో చేతులు కలిపిందని వైయస్సార్సీపి నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం నెల్లూరులోని పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆక్వా ఫీడ్ ధరల పెంపు వెనుక ఉన్న భారీ కుంభకోణాన్ని ఎండగట్టారు. అప్సడా (తిశిళీతిదీతి) చట్టాన్ని తుంగలో తొక్కి, ఎన్నడూ లేని విధంగా టన్నుకు రూ. 10 వేల వరకు ఫీడ్ ధరలు పెంచి రైతు నడ్డి విరుస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఒకవైపు రొయ్యల ధరలు పడిపోతుంటే, మరోవైపు ఫీడ్ ధరలు పెంచి ఆక్వా రైతుల కష్టాన్ని టీడీపీ నేతల ఖిముడుపులఖి పాలు చేస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి రైతాంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని, చంద్రబాబునాయుడికి మొదటి నుంచీ రైతులన్నా, వ్యవసాయమన్నా అశ్రద్ధేనని ఆయన ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఇంకా ఏమన్నారంటే..

**ఫీడ్ కంపెనీలతో ప్రభుత్వం కుమ్మక్కు:** ఆక్వా ఫీడ్ ధరలను కేజీకి రూ. 8 నుంచి రూ. 10 వరకు (టన్నుకు రూ. 8,000  10,000) హఠాత్తుగా పెంచడం వెనుక ప్రభుత్వం, ఫీడ్ కంపెనీల మధ్య ఉన్న చీకటి ఒప్పందమే కారణం. ఫీడ్ తయారీదారులు అధిక శాతం తెలుగుదేశం పార్టీకి చెందిన వారు లేదా సానుభూతిపరులే కావడంతో, అందరూ సిండికేట్‌గా ఏర్పడి రైతుల నడ్డి విరుస్తున్నారు.

**పడిపోతున్న రొయ్యల ధరలు  పెరుగుతున్న ఖర్చులు:** ఒకవైపు ఆక్వాకు సంపంధించి రొయ్యలు ధరలు రోజురోజుకీ పడిపోతున్నాయని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. రొయ్యలు రేట్లు వంద కౌంట్ ఏప్రిల్ వరకు రూ.270 కాగా... ఆ తర్వాత మే నుంచి రూ.10 తగ్గి రూ.260 తగ్గిపోగా ఇవాళ రూ.255 చెబుతున్నారు. అంటే ఒకవైపు ఆక్వా ఫీడ్ ధరలు కేజీకి రూ.8 నుంచి రూ.10 రేటు పెరిగితే రొయ్యలు ధరలు మాత్రం ఈ ఒక్క నెలలోనే రూ. 15 తగ్గిపోయిన పరిస్థితి చూస్తున్నాం. ఒకవైపు రొయ్యలు ధరలు తగ్గిపోయి రైతులు నష్టపోతుంటే మరోవైపు ఆక్వా ఫీడ్ ధరలు పెంచి రైతులను రోజు రోజుకూ దోచుకుంటున్నారు. ఫీడ్ కంపెనీలు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుని మేం ఫీడ్ ధరలు పెంచుకుంటాం వచ్చిన ఆదా యాన్ని ప్రతి నీలా మీకింత, మాకింత అని పంచుకుంటాం అన్న ఆవ గాహనకు రావడంతోనే విచ్చలవిడిగా ఎవరినీ లెక్కచేయకుండా, ప్రభుత్వం ఉంద న్న ఆలోచన కూడా చేయకుండా ఫీడ్ కంపెనీలు రేట్లు పెంచాయి.

**కాబట్టి మేం ప్రభుత్వాన్ని ఒకే విషయం సూటిగా ప్రశ్నిస్తున్నాం.** ఆక్వా రైతులకు సంబంధించి ఫీడ్ సిండికేట్ నుంచి అచ్చన్నాయుడికి ఎంత ముడుపులు ముట్టాయన్నది తేలాల్సి ఉంది. లేదంటే ఆక్వా ఫీడ్ రేటు పెంచిన కంపెనీల మీద సమీక్షలు, సమావేశాలు అంటూ కాలయాపన చేయకుండా... చట్ట విరుద్ధంగా రేట్లు పెంచిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. మీరు ముడుపులు తీసుకుని ఉంటే సమీక్షలు, సమావేశాలు అంటూ కాలయాపన చేయండి. లేనిపక్షంలో అప్సడా చట్టాన్ని అతిక్రమించి ధరలు పెంచినందుకు తక్షణమే ఫీడ్ కంపెనీలపై చర్యలు తీసుకోవాలి. కారణం ఆక్వా ఫీడ్ ధరలపెంపుదలలో

భారీ కుంభకోణం దాగి ఉంది. ఇది కేవలం కంపెనీలు తీసుకున్న నిర్ణయం కాదు. నెలవారీ మామూళ్లకు అలవాటుపడ్డ ప్రభుత్వంలోని వ్యక్తులు ఫీడ్ కంపెనీలతో కుమ్మక్కై ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ అండదండలు, సహకారంతో తయారీ దారులు ధరలు పెంచారు.

- 2024 ఎన్నికలకు ముందు ఆక్వా జోన్, నాన్‌ఆక్వా జోన్ అనే తేడా లేకుండా, విస్తీర్ణంతో సంబంధం లేకుండా అందరికీ యూనిట్ రూ. 1.50 కే విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చి చంద్రబాబు మాట తప్పారు. రెండేళ్లు గడుస్తున్నా ఆ హామీ నెరవేర్చకపోగా, ఇప్పుడు ఫీడ్ ధరల పెంపుతో రైతులకు పిడుగుపాటు కలిగించారు. ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నిస్తున్నాం. అసలు రాష్ట్రంలో అప్సడా చట్టం అమల్లో ఉందా? లేదా? ఆ చట్టం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం అనుమతి లేకుండా ఆక్వా ఫీడ్ కంపెనీలు సిండికేట్ గా ఏర్పడి వాళ్ల ఇష్టప్రకారం రేట్లు పెంచి, ఇన్ వాయిస్ లు రెయిజ్ చేసే పంపించే అధికారం వాళ్లకు ఎవరిచ్చారు? ప్రభుత్వ అనుమతి లేకుండా వాళ్లకు ఫీడ్ రేట్లు పెంచే అధికారం ఎవరిచ్చారు? కాబట్టి కచ్చితంగా ప్రభుత్వ ప్రోత్సాహంతోనే ఈ రేటు పెంచాలన్న నిర్ణయానికి శ్రీకారం చుట్టారని రైతులు బహిరంగంగా తమ బాధను వెల్లడిస్తున్నారు. చంద్రబాబు ఏనాడు రైతులను ఆదుకునే పనిచేయలేదన్న విషయం ఆక్వా రైతుల ద్వారా మరోసారి రుజువైంది



- వైయస్. జగన్ హయాంలో మూడుసార్లు ఫీడ్ కంపెనీలు ధరలు పెంచాలని చూస్తే, ఆయన అధికారులను, మంత్రులను అప్రమత్తం చేసి ధరలు పెరగకుండా రైతుల పక్షాన నిలబడ్డారు. కానీ కూటమి పాలనలో ముడిసరుకులపై దిగుమతి సుంకాలు 30  నుంచి 15 కి తగ్గినా, ఆ ప్రయోజనాన్ని రైతులకు చేరనీయకుండా కంపెనీలు ముడుపుల రూపంలో ప్రభుత్వంలోని వ్యక్తులకు ఇస్తున్నాయి.
- ఆక్వా రైతుల కష్టం మొత్తం ఇప్పుడు టీడీపీ కేంద్ర కార్యాలయానికి ముడుపుల రూపంలో చేరుతోంది. దళారులు, ట్రేడర్ల కంటే ఇప్పుడు ప్రభుత్వమే పెద్ద దళారీగా మారి దోపిడీ చేస్తోంది. అందుకే రైతులు రోడ్డెక్కి ఫీడ్ బస్తాలను తగులబెట్టి నిరసన తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో పెంచిన ఆక్వా ఫీడ్ ధరలను ,తక్షణమే రద్దు చేయాలి. అప్సడా చట్టాన్ని అతిక్రమించి ఏకపక్షంగా రేట్లు పెంచిన కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలి. స్టేక్ హోల్డర్లతో తక్షణమే సమావేశం ఏర్పాటు చేసి న్యాయం చేయాలి. ఫీడ్ సిండికేట్ నుంచి మంత్రి అచ్చన్నాయుడికి ఎంత ముడుపులు ముట్టాయో తేల్చాలి. మరో వైపు తక్షణమే ప్రభుత్వం స్పందించి ధరలు తగ్గించకపోతే ఆక్వా రైతుల తరపున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆందోళనలను మరింత ఉధృతం చేస్తుందని కాకాణి గోవర్ధన్ రెడ్డి హెచ్చరించారు.

## రేపు బుగ్గేశ్వర స్వామి ఆలయంలో మాస శివరాత్రి పూజలు

ఫొటో 02 ఆర్‌పిఆర్(

**రాపూరు, మే 13, ప్రభాతవార్త** మండలంలోని అకలివలస గ్రామం వద్ద వున్న వెలిగోండలలో వున్న మహిమాన్వితమైన  శ్రీ బుగ్గేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం తృతీయ మాస శివరాత్రి పూజలు వైభవంగా నిర్వహించనున్నట్లు అకలివలస గ్రామ మాజీ సర్పంచ్ చెన్ను పెంచల రెడ్డి తెలిపారు. ఇందులో బాగంగా ఉదయం 8 గంటలకు స్వామి వారికి అభిషకం, రుద్రాభిషేకం, ప్రత్యేక హోమాలు, మహా పూర్ణాహుతి నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం శివపార్వతుల కళ్యాణం వేదపండితుల వేద మంత్రోచ్ఛరణలతో వైభవంగా నిర్వహిస్తామన్నారు. తదుపరి స్వామి వారి పల్లకీ సేవ నిర్వహించి పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకోని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.



## ఏపీఆర్‌జెసి ప్రవేశపరీక్షల్లో మెథడ్స్ విద్యార్థులు విజయ దుందుభి

**కావలి, మే 13 ప్రభాతవార్త :** ఏపి ప్రభుత్వం విడుదల చేసిన ఆంధ్రప్రదేశ్ జూనియర్ కళాశాల ఎంట్రన్స్ టెస్టు 2026లో కావలి మెథడ్స్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు ఘన విజయం సాధించి విజయదుందుంభీ మ్రోగించి అందరి ప్రశంసలు పొందడం జరిగింది. బోగోల మండలం తిప్పకి చెందిన చెల్లా సాత్విక శ్రీ బైపిసి విభాగంలో 94మార్కులతో 791ర్యాంకు సాధించడం జరిగింది. అదే విధంగా బి.నితీస్‌కుమార్, హేమ కోటేశ్వరి అత్యుత్తమ ర్యాంకులు సాధించడం జరిగింది. వీరిని మెథడ్స్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ ఐ.శ్రీలక్ష్మి బుధవారం ఘనంగా సత్కరించి ఈ విజయానికి సమకరించిన అధ్యాపకులకు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సన్మాన సభలో విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు పాల్గొని విద్యార్థులను అభినందించడం జరిగింది.



# సాగునీటి విషయంలో రైతులకు తీవ్ర అన్యాయం

**మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి**

**వెంకటాచలం, మే 13, ప్రభాతవార్త :** కూటమి పాలనలో సాగునీటి పంపిణీ విషయంలో రైతులకు తీవ్ర అన్యాయం చేశారని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు. వెంకటాచలం మండలంలోని గొలగమూడి కురిచెర్లపాడు గ్రామంలో కాకాని పర్యటించి రైతులతో మాట్లాడాడు. రైతాంగానికి సాగు నీరు పంపిణీ విషయంలో రాజకీయ ప్రాతికి పదిన నీళ్ల విడుదల చేయటం దారుణం అన్నారు. రైతులు ఎరువుల విషయంలో అధిక ధరలు ఇక్కడ ఇస్తున్నారని పండిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని రైతులు కాకాని ముందు తమ బాధలను వెల్లబుచ్చారు. ఆక్వాదర్లు ఆకాశానికి అందటంతో రొయ్యల రైతులు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారు అన్నారు. సాగునీటి సలహా మండలి సమావేశంలో స్థానిక శాసనసభలో రైతులకు నీరు అవసరం లేదు చెప్పటం దారుణం అన్నారు. కూటమి పాలనలో కక్క సాధింపులకు తప్ప అభివృద్ధి శూన్యం అన్నారు. రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదని వైఎస్ఆర్సిపి పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మోహన్ నాయుడు, మండలంలోని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన అళహరి సుధాకర్

**కావలి, మే 13 ప్రభాతవార్త :** జనసేన పార్టీ కావలి నియోజకవర్గ కార్యదర్శి ఆగస్టిస్ విద్యాసాగర్ వివాహ వేడుకలు కావలి రూరల్ మండలం, అన్నగారిపాలెం గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగిది. ఈ వివాహ వేడుకలకు ప్రత్యేక ఆహ్వానితులుగా కావలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాకు అత్యంత ఆప్తులు, శిష్యుడు అగస్టిన్ విద్యాసాగర్ వివాహ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. వారి జీవితంలో సుఖసంతషాలతో ఉండాలని దీవించారు. అలాగే ఈ సందర్భంగా వధూవరుల తల్లిదండ్రులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు అక్కిలిగుంట సాహితి, ఇంటూరి మాధురి, అక్కిలి గుంట హెలెన్ తదితరులు హాజరయ్యారు.



## డయల్ యువర్ డీఎం కార్యక్రమానికి పదమూడు వినతులు

**ఉదయగిరి,మే 13, ప్రభాతవార్త**  మండల కేంద్రమైన ఉదయగిరి ఆర్టీసీ డిపోలో నిర్వహించిన డయల్ యువర్ డీఎం కార్యక్రమానికి మొత్తం 13 విన్నపాలు అందినట్లు డిపో మేనేజర్ ఈ.రమేష్ కుమార్ తెలిపారు. ఉదయగిరి నెల్లూరు మధ్య సూపర్ లగ్జరీ బస్సు నడపాలని పెంచలకోన తిరుపతి సర్వీసును సోమశీల మీదుగా మళ్లించాలని పోరుమామిళ్ళకు కొత్త బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు ప్రజలు కోరారు. ప్రజల అవసరాల మేరకు ఉన్నతాధికారులకు నివేదిక పంపనున్నట్లు తెలిపారు.



## అభయాంజనేయస్వామి ఆలయంలో హనుమజయంతి



**కావలి, మే 13 ప్రభాతవార్త :** కావలి ఒంగో లు బస్‌స్టాండ్‌వద్ద ఉన్న రుక్మాబాయి సమే త శ్రీ పాం డురంగ స్వామి దేవస్థానం శ్రీ అభయాంజనే యస్వామి దేవస్థానం వారి ఆద్వర్యంలో బుధవారం ఘనంగా హనుమ జయంతి వేడుకలు నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా లడ్డూతో సహస్ర నామార్చన, లక్ష మల్లెపూల పూజ ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో ఘ నంగా నిర్వహించారు. భక్తులు విశేషంగ పాల్గొని స్వామి కృపకు పాత్రులు అయినారు. పూజా కార్యక్రమం అనంతరం స్వామివారి ప్రసాదం లడ్డూలను భక్తులకు పంచారు.

## సౌత్ రాజుపాలెంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభం

నెల్లూరు రూరల్ **మే 13, ప్రభాతవార్త :** పరిధిలోని 12వ డివిజన్ సౌత్ రాజుపాలెం లో పలు అభివృద్ధి పనులను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన ఏపీ స్టేట్ ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి ఏపీ స్టేట్ ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డిఒక్క ఫోన్ చేసి రహదారి కావాలని ఎమ్మెల్యే కోటంరెడ్డికి తాను చెప్పగానే.. మధ్యాహ్నం కల్లా ఈ ప్రాంతానికి ఇంజనీరు వచ్చారని.. పక్కరోజే టెండర్ అయిందని.. మూడో రోజు పనులు ప్రారంభమయ్యాయని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో ఒకే ఒక్క మగాడని ఏపీ స్టేట్ ఆక్వాకల్చర్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఆనం వెంకట రమణారెడ్డి రూరల్ ఎమ్మెల్యే పై ప్రశంసల వర్షం కురిపించారు నెల్లూరు రూరల్ లో వందల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, పనులను పారదర్శకంగా వేగంగా పూర్తి చేయడంలో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని మించిన వారు లేరన్నారు. సౌత్ రాజుపాలెం లో ఒక రహదారి నిర్మాణం కోసం ఎంతోమంది చుట్టూ స్థానికులకు తిరిగారు.. కానీ పని మాత్రం ప్రారంభం కాలేదు. తాను ఇటీవల ఒక రోజు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి ఫోన్ చేయగానే వెంటనే స్పందించి స్థానికుల సమస్యకు పరిష్కారం చూపారన్నారు. తెలుగుదేశం పార్టీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేష్ తర్వాత అంతటి సామర్థం, అభివృద్ధి పనులను వేగంగా చేయగల సత్తా ఒక్క కోటంరెడ్డికే ఉందని కొనియాడారు.



## కండలేరులో 42.05 టీయంసీల నీటిమట్టం



రాపూరు, మే 13, ప్రభాతవార్త మండలంలోని కండలేరు జళాశయంలో బుదవారం ఉదయానికి 42.05 టీయంసీల నీటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఎఇ అనీల్ కుమార్ తెలిపారు. జళాశయం నుండి లో లెవల్ స్లూయిస్ ద్వారా 50 క్యూసెక్కులు, హై లెవల్ కెనాల్ ద్వారా 80 క్యూసెక్కులు,కండలేరు హెడ్ రెగ్యులేటం ద్వారా 430 క్యూసెక్కులు,హెడ్ రెగ్యులేటర్ పవర్ హైస్ ద్వారా 710 క్యూసెక్కుల  చొప్పున మొత్తం 1270 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

# వైభవంగా శ్రీ అభయాంజనేయస్వామి గ్రామోత్సవం



**మనుబోలు మే 13 ప్రభాతవార్త** మను బో లు,యాచవరం గ్రామంలో బుధవారం రాత్రి గ్రామంలో హనుమజ్జయంతి ఉత్స వాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అర్చ కులు ప్ర త్యేక పూజలు నిర్వ హించారు. అ నంతరం ఆంజనేయస్వామిని ట్రాక్టర్‌పై కొలు వు తీర్చి ప్రత్యేకంగా అలంకరించారు. వైభ వంగా గ్రామోత్స వాన్ని నిర్వహించారు. గ్రా మస్తులు సీతారాముడు లక్ష్మీణుడు వేషదారణలో ఈ ఉత్స వాలలో పాల్గొన్నారు. తెనాలి బ్యాండ్‌తో పాటువివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టు కున్నా యి. మేళతాళాల మధ్య బాణా సంచామోతలతో గ్రామోత్స వం వైభవంగా సాగింది. ఈకార్యక్రమాలకు ఉభ యకర్తలుగా చల్లా బ్రదర్స్ గ్రామ కమీటి వ్యవహారించారు.భక్తులకు తీర్ద ప్రసాదాలను ఆందజేశారు.

# మర్రిపాడు గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం



**మర్రిపాడు,మే13,ప్రభాతవార్త:** మండలకేంద్రమైన మర్రిపాడు గ్రంథాలయంలో ఏప్రిల్ 28వ తేదీన ప్రారంభమైన వేసవి విజ్ఞాన శిబిరాల 16వ రోజు బుధవారం హాజరైన విద్యార్థులకు గ్రంథాలయాధికారి ఆధ్వర్యంలో ఆంగ్ల అక్షరాలు, సంఖ్యలతో పక్షులు ఇతర వస్తురూపాలను చిత్రీకరించడంపై అవగాహన కల్పించి విద్యార్థులతో కృత్యాలు చేయించడం పుస్తకపఠనం గణిత చతుర్విదా ప్రక్రియల బ్లాక్ బోర్డు టీచింగ్ నిర్వహించారు. విరాం తర్వాత క్యారమ్స్, చెస్ తదితర ఇండోర్ గేమ్స్ నిర్వహించి స్వీట్స్ పంచిపెట్టారు.

# టెన్త్‌లో టాపర్లుగా రైతు బిడ్డల విజయగాధ

**- సంకల్పానికి పేదరికం అడ్డుకాదని నిరూపించిన త్రికోటేశ్వర విద్యాలయ విద్యార్థినులు**



**చేజర్ల, మే 13, ప్రభాతవార్త** కష్టపడే చేతుల్లోనే విజయాలు వెలుగులు దాగి ఉంటాయని ఇద్దరు రైతు బిడ్డలు నిరూపించారు. ఉదయం పొలాల్లో తల్లిదండ్రుల శ్రమను చూస్తూ పెరిగిన ఆచిన్నా రులు.. ఇప్పుడు చదువులో మండల స్థాయి టాపర్లుగా నిలిచి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. చేజర్ల మండలం ఆదూరుపల్లిలోని త్రికోటేశ్వర విద్యాలయానికి చెందిన విద్యార్థినులు రాజుల రితిక, కొమ్మికనక మవంతిక పదవ తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి 600 మార్కులకుగాను 589 మార్కులు సాధించి మండల స్థాయిలో టాపర్లుగా నిలిచారు. ఈ విజయం కేవలం మార్కుల విజయమే కాదు.. రైతు కుటుంబాల ఆశల గెలుపు. తల్లిదండ్రుల కష్టానికి వచ్చిన ఫలితం. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఒక గొప్ప స్ఫూర్తి. రితిక తల్లిదండ్రులు వెంకటేశ్వర్లు, హాజరత్తమ్మలు వ్యవసాయ కుటుంబానికి చెందిన ఈ కుటుంబం ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూనే తమ కుమార్తె చదువుకు ఎలాంటి ఆటంకం కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించారు. అలాగే మవంతిక తండ్రి ప్రసాద్, తల్లి ప్రణతి కూడా రైతు కుటుంబానికి చెందిన వారు. కలువాయి మండలం వెదనపల్లి గ్రామానికి చెందిన ఈ కుటుంబం కూడా తమ కుమార్తె భవిష్యత్తు కోసం ఎంతో శ్రమించింది. పొలాల్లో చెమటోడ్చే తల్లిదండ్రుల కష్టం తెలుసుకున్న ఈ ఇద్దరు చిన్నారులు చదువును తమ లక్ష్యంగా మార్చుకున్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పిన ప్రతి పాఠాన్ని శ్రద్ధగా అభ్యసిస్తూ .. సమయపాలన పాటిస్తూ క్రమశిక్షణతో ముందుకు సాగారు. ఫలితంగా నేడు మండల టాపర్లుగా నిలిచి తమ కుటుంబాలకు, పాఠశాలకు గర్వకారణమయ్యారు. పాఠశాల డైరెక్టర్ ఎం. సుధాకర్‌రెడ్డి, కరస్పాండెంట్ కే.లక్ష్మీ నరసారెడ్డి, ప్రిన్సిపాల్ కే.కృష్ణచైతన్యలు ఇద్దరు విద్యార్థినులను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు చేయగలరని ఈ ఫలితాలు నిరూపించాయన్నారు. భవిష్యత్తులో ఈ చిన్నారులు ఉన్నత చదువులు అభ్యసించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ప్రతిభకు కొదవలేదని, కష్టానికి తోడు పట్టుదల ఉంటే విజయం సాధ్యమని ఈ రైతు బిడ్డలు చాటి చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయుల ప్రోత్సాహం, చిత్తశుద్ధి, అంకితభావంతో కూడిన విద్యాబోధన, తల్లిదండ్రుల కృషి తాము ఈ ర్యాంకులను సాధించేందుకు దోహదపడ్డాయని తెలిపారు.

# సాగునీరు వద్దంటూ ప్రచారం దురుద్దేశపూరితం

**- కౌలు రైతుల కష్టాలు పట్టించుకోవాలి - ఉప్పల శంకరయ్య గౌడ్**



**తోటపల్లి గూడూరు, మే 13, ప్రభాతవార్త** మండలంలోని రైతులు సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో కొందరు కావాలనే సాగునీరు వద్దు అంటూ తప్పుడు ప్రచారం చేయడం తగదని వైకాపా మండల అధ్యక్షులు ఉప్పల శంకరయ్య గౌడ్ విమర్శించారు. ముఖ్యంగా దేవాదాయ భూములు, మగతా పొలాలు సాగు చేస్తున్న కౌలు రైతులు ప్రస్తుతం తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. సాగునీరు అందక పంటలు వేయాలా వద్దా అన్న సందిగ్ధ పరిస్థితిలో రైతులు ఉన్నారని అన్నారు. మండలంలోని 22 పంచాయతీల ప్రాంతాల్లో అనేక మంది రైతులు సాగునీటి కోసం ఎదురుచూస్తున్నారని, అలాంటి సమయంలో కొందరు వ్యక్తులు తమ స్వప్రయోజనాల కోసం రైతుల్లో అపోహలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. సాగునీరు విడుదల అయితే రైతులకు మేలు జరుగుతుందే తప్ప నష్టం లేదని, కాలువల మరమ్మతులు అవసరమైతే ప్రభుత్వం ద్వారా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. నీరు విడుదల కాకుండా అడ్డుకోవడం వల్ల చిన్న, సన్నకారు రైతులతో పాటు కౌలు రైతులే ఎక్కువగా నష్టపోతారని అన్నారు. రైతుల సమస్యలను రాజకీయ కోణంలో కాకుండా మానవీయ దృక్పథంతో చూడాలని ఉప్పల శంకరయ్య గౌడ్ సూచించారు. సాగునీరు అందక ఇప్పటికే అనేక మంది రైతులు అప్పుల పాలవుతున్నారని, పంటలు వేయలేని పరిస్థితి ఏర్పడితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందని హెచ్చరించారు. ప్రభుత్వం, ఇరిగేషన్ అధికారులు వెంటనే స్పందించి రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సాగునీటి విడుదలపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# కల్లుగీత కార్మికుల ఐక్యతే బలం

## : సమస్యలపై ఐక్యంగా పోరాడాలి: తిరకాల శ్రీనివాస్ గౌడ్



**విడవలూరు, మే 13 ప్రభాతవార్త :** మండలంలోని పార్లపల్లి గ్రామంలో గౌడ్ సంఘం ఆధ్వర్యంలో కల్లుగీత కార్మికుల పరిచయ వేదిక కార్యక్రమం నిర్వహిం చారు. ఇటీవల జిల్లా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన తిరకాల శ్రీనివాస్ గౌడ్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక కల్లుగీత కార్మికులు ఆయనను శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో ముందుగా కల్లుగీత కార్మికులు పరస్పరం పరిచయాలు చేసుకున్నారు. అనంతరం తిరకాల శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ కల్లుగీత కార్మికులంతా ఐక్యంగా ఉండాలని, ఎలాంటి సమస్యలు ఎదురైనా కలిసి పోరాడేలా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాజకీయపరంగానూ కల్లుగీత కార్మికులు ఒక్కటై తమ వర్గ అభ్యున్నతికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధ్యక్షుడు భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ కల్లుపై ప్రజల్లో అపోహలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం చీప్ లిక్కర్ను ప్రవేశపెట్టడంతో కల్లుగీత కార్మికుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దయాకర్ గౌడ్, ఉదయగిరి శ్రీనివాసులు, వెంపులూరు రమేష్, దద్దోలు రమణయ్య, తాత బాలకృష్ణ, ముక్కు రాధాకృష్ణ, దద్దోలు పవన్తో పాటు మండల పరిధిలోని కల్లుగీత కార్మికులు, యువత పాల్గొన్నారు.

# ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు బహుమతులు, సత్కారం



**కొడవలూరు, మే 13ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని వెలసిన శ్రీ శ్రీధర స్వామి వారి దేవ స్థానంలో హనుమ జయంతి ఉత్స వాలు వైభవంగా నిర్వ హించారు. శ్రీ పవన్ స్వామి పర్యవేక్షణలో జరి గిన ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పా ల్గొన్నారు.ఈ కార్యక్ర మానికి శ్రీమేపూరి లక్ష్మీప్ర సాద్, శ్రీలత దంపతులు దాతలుగా వ్యవ హరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ప్రథమ ర్యాంకు సాధించిన మల్లాపు రిత్వికకు రూ.1116 నగదు బహుమతి, ద్వితీయ ర్యాంకు పొందిన సి.హెచ్. పూజితకు రూ.516 నగదు పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఈకేవైసీ చేస్తేనే మత్స్యకార సేవ

**కోట,మే 13 ప్రభాతవార్త** మత్స్యకారులకు వేట నిషేధ భృతి అందజేయడానికి అర్హుల జాబితాను అధికారులు సిద్ధం చేసినప్పటికీ ప్రభుత్వం ఈకేవైసీ నిబంధన విధించడంతో అబ్దిదారుల సంఖ్య తగ్గనుంది. ఇప్పటికీ కోట మండలంలో 232 మంది మత్స్యకారుల అర్హులుగా గుర్తించారు. సాయం పక్కదారి పట్టకుండా జాబితాలో పేర్లున్న వారికి ఈకేవైసీ తప్పనిసరి చేస్తూ ఉన్నతాధికారుల ఆదేశాలు జారీ చేశారని ఎఫ్‌డిఓ రెడ్డి నాయక్ తెలిపారు.ఇంజిన్ పడవపై 15 నుంచి 18 మంది, కర్ర పడవపై ఆరుగురు వేట సాగిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇంజిన్ పడవకు ఆరుగురికి కర్ర పడవకు ముగ్గురికి మాత్రమే సాయం అందించే అవకాశం ఉంది.మండలంలో లబ్దిదారుల ఈకేవైసీ నమోదు ప్రక్రియ 100 శాతం పైగా పూర్తయిందని రెడ్డి నాయక్ తెలిపారు.ఆమేరకు మత్స్యకారల భరోసాను ఈ నెల 19 న ముఖ్యమంత్రి నెల్లూరు జిల్లా పర్యటన సందర్భంగా పంపిణీ చేస్తారని అధికార వర్గాలు తెలిపాయి.

# వేటకు దూరం.. అందరికీ అందాలి సాయం



**కోట,మే 13 ప్రభాతవార్త** సముద్రమే వారి ఊపిరి.. అలల హోరే వారి జీవన సంగీతం. కానీ నేడు ఆ సముద్రతీరం నిశ్శబ్దంగా మారింది. ఏటా చేపల పునరుత్పత్తి కాలంలో ప్రభుత్వం విధించే వేట నిషేధం (ఫిషింగ్ హాలిడే) కోట, చిల్లకూరు మండలాలమత్స్యకారులు ఉపాధికి దూరమయ్యారు. ఏప్రిల్ 14 నుంచి ప్రారంభమైన వేట నిషేధం జూన్ 15వ తేదీ వరకు కొనసాగుతుండటంతో వందలాది మత్స్యకార కుటుంబాలు ఉపాధి కోల్పోయి అప్పుల్లో కూరుకుపోతున్నారు. కొత్తపట్నం తీరంలో గోవిందపల్లి పట్టపాళెంలో మెకనైజ్డ్ బోట్లు, పడవలు ఇసుక తిన్నెలపై విశ్రాంతి తీసుకుంటున్నాయి. సాధారణ రోజుల్లో చేపల వేటతో కళకళలాడే తీరం ఇప్పుడు వెలవెలబోతోంది. ఒక పడవపై ఆధారపడి సుమారు 10 నుంచి 15 మంది మత్స్యకారులు జీవనం సాగిస్తుంటారు. వేట నిలిచిపోవడంతో వీరందరు రోజువారీ ఆదాయం కోల్పోయారు. ప్రభుత్వం అందజేసే మత్స్యకార భరోసా రూ.20 వేలు సహాయం అన్ని కుటుంబాలకు అందేలా అధికారులు చూడాలని వారు కోరుతున్నారు. ఆధార్ అనుసంధానం, సాంకేతికత తదితర కారణాలతో కొంతమందికి సహాయం అందడం లేదని మత్స్యకారుల ఆవేదనగా ఉంది.

# చామదలలో ఒన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్స్ గ్రామసభ



**జలదంకి,మే13,ప్రభాతవార్త:** రెవెన్యూ పరమైన భూ సమస్యలను గ్రామ స్థాయిలోనే పరిష్కరించే దిశగ ప్రభుత్వం తీసుకున్న వినూత్న కార్యక్రమంలో భాగంగ జలదంకి మండలం చామదలలో బుధవారం వన్ మంత్ వన్‌విలేజ్ ఫోర్ విజిట్స్ గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక సచివాలయంలో చేపట్టా రు .అదికారులు నేరుగ రైతులతోనే మాట్లాడి సమస్యలను గూర్చి వాకబుచేశారు.ప్రదానంగ రీసర్వే సందర్బంగ తమ పొలాలకు సంబందించి పాస్ పుస్తకాలు మంజూరు చేసిన క్రమంలో వున్న పొలంకంటే తక్కువచేసి చూపించారని తహసిల్దార్ సీతామహాలక్ష్మి దృష్టికి తీసుకువచ్చారు.ఆసమస్య గూర్చి భయపడాల్సిన అవసరంలేదని సరిచేయడం జరుగుతుందని ఆమె వారికి కూలంకుషంగ వివరించారు..అయితే ప్రతి రైతు ఇకెవైసి తప్పని సరిగ చేసుకోవాలని ప్రభుత్వం పదకాలు దరిచేరాలంటే తప్పనిసరని స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో ఆర్ఐ నరసింహులు,విర్ఒ మణికంఠ,గ్రామ సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

# విత్తన శుద్ధితోనే మంచి దిగుబడి : ఏడీఏ అనిత



**విడవలూరు, మే 13 ప్రభాతవార్త :** మండలంలోని ముదివర్తి గ్రామంలో బుధవారం నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో కోవూరు వ్యవసాయ శాఖ ఏడీఏ జి. అనిత పాల్గొన్నారు. వేరుశనగ పంటపై నిర్వహిస్తున్న ఈ పొలంబడి కార్యక్రమాన్ని మొత్తం 14 వారాల పాటు, పంట కాలమంతా వారానికి ఒక రోజు చొప్పున నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు వేరుశనగ పంటలో పొలంబడి కార్యక్రమం అవసరాన్ని వివరించారు. ప్రతి రైతు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేపట్టాలని సూచించారు. అలాగే రక్షిత పంటలైన మొక్కజొన్న, జొన్న, సజ్జ పంటలను ఈ సమయంలోనే సాగు చేయాలని తెలిపారు.వేరుశనగ పంటలో పాటించాల్సిన మెలకువలను తెలుసుకుని అమలు చేస్తే సాగు ఖర్చులు తగ్గడంతో పాటు దిగుబడులు పెంచుకోవచ్చని ఏడీఏ అనిత పేర్కొన్నారు."ధర్తి మాత బచ్చావో అభియాన్" కార్యక్రమం గురించి రైతులకు అవగాహన కల్పిస్తూ అధిక మోతాదులో రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఏఓ సీహెచ్.ఎస్. లక్ష్మి, ఏఈఓ ఏ. అనూష, వీఏఏ ఎం. వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలాపురంలో దేవుని స్థలం ఆక్రమణ



**ఉదయగిరి, మే 13, ప్రభాతవార్త** ఉదయగిరి మండలం తిరుమలాపురం గ్రామంలో దేవునికి చెందిన స్థలం ఆక్రమించి బేస్మెంట్ ఫిల్లర్లు వేశారని ఈ స్థల వివాదం కొంత కాలంగా జరుగుతున్నా గతంలో అధికారులు నిర్మాణం చేయవద్దని ఆదేశించారని అయినా దౌర్జన్యంగా నిర్మాణం చేపడుతున్నారని స్థలానికి సంబంధించిన బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై బుధవారం ఫిర్యాదు చేసిన కూడా సంబంధిత అధికారులు పట్టించుకోలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. 50 సంవత్స రాలుగా తమ ఆధీనంలో ఉన్న స్థలంలో కొంత దేవుడి కోసం వదిలిపెట్టామని ఆ స్థలంలో ఏదైనా నిర్మాణం చేపడితే ఊరేగింపుకు కూడా కష్టంగా ఉంటుందనేఇ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# బీజేపీ మండల మైనార్టీ మోర్చా అధ్యక్షుడిగా నియామక పత్రం అందజేత



**ఉదయగిరి, మే 13, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరి మండలం బీజేపీ జిల్లా మైనార్టీ మోర్చా జిల్లా కార్యదర్శిగా షేక్ బొడ్డు బాయ్ అబిద్ అలీని రాష్ట్ర మైనార్టీమోర్చ అధ్యక్షుడు సయ్యద్ భాషా ఆదేశానుసారం జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు లాల్ కాజా మస్తాన్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు సిపారెడ్డి వంశీధర్‌రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. భవిష్యత్తులో బీజేపీలో చురుకైన నాయకుడిగా పని చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి మండల బీజేపీ మైనార్టీ మోర్చా అధ్యక్షురాలు నాకిం రేష్మ, బీజేపీ సీనియర్ నాయకులు గద్దం ప్రసాద్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మన్నేటి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చేజర్ల సుబ్బారెడ్డి అన్నను విమర్శించే స్థాయి నీది కాదు



**ఉదయగిరి, మే 13, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరి చేజర్ల సుబ్బారెడ్డి గెస్ట్ హౌస్ నందు బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకులు సమావేశం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ చేజర్ల సుబ్బారెడ్డి ని విమర్శించే స్థాయి నీది కాదంటూ ఫైర్ అయ్యారు. నీ రాజకీయ స్థాయి ఏంటో ప్రజలకు భాగా తెలుసు అంటూ కౌంటర్ ఇచ్చారు. మాజీ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి చరిత్ర ఉదయగిరి ప్రజలకు తెలిసిందని పదవుల కోసం రాజకీయాలు చేసిన చరిత్ర మీ నాయకుడుదేనని నీ స్థాయి ఎంటో తెలుసుకుని మాట్లాడాలని ఘాటుగా ఖండించిన చేజర్ల సుబ్బారెడ్డి నాయకులు అనుచరులు నీ స్థాయి వార్డు మెంబర్‌కి ఎక్కువ సర్పంచ్‌కి తక్కువ అని ఎద్దెవ చేశారు. మూడు సంవత్సరాల క్రితం నిన్ను గుడ్డలు విప్పదీసి కొడతాను అన్న మాజీ శాసనసభ్యులు మీకు గురువా అని ఘాటుగా స్పందించిన వైసీపీ నాయకులు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వైద్యశాలలో నూతన భవనానికి శంకుస్థాపన



**నెల్లూరు మే 13 ప్రభాతవార్త వైద్యం :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్యాన్సర్ హాస్పిటల్‌లో బుధవారం నూతన భవన నిర్మాణానికి సంప్రదాయబద్ధంగా భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో దాతలు, జీవితకాల సభ్యులు, మేనేజింగ్ కమిటీ సభ్యులు, వైద్యులు, కన్సల్టెంట్లు, సిబ్బంది, శ్రేయోభిలాషులు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఆర్‌సీఎస్ జిల్లా శాఖ ఛైర్మన్ శ్రీ వాకాటి విజయ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,ఐఆర్‌సీఎస్ క్యాన్సర్ హాస్పిటల్ గత 25 సంవత్సరాలుగా నెల్లూరు జిల్లా మరియు పరిసర ప్రాంతాల వేలాది మంది రోగులకు నాణ్యమైన క్యాన్సర్ వైద్య సేవలు అందిస్తూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించింది. ప్రస్తుతం ఆసుపత్రి సిల్వర్ జూబ్లీ సంవత్స రాన్ని జరుపుకుంటుండటం ఆనందంగా ఉంది. ఈ సందర్భంగా చేపడుతున్న నూతన భవన నిర్మాణం మా సేవా కార్యక్రమాల్లో మరో ముఖ్యమైన అడుగు. నూతన భవనం ప్రధానంగా ఆసుపత్రికి చికిత్స కోసం దూర ప్రాంతాల నుంచి వచ్చే క్యాన్సర్ రోగులు,వారి సహాయకుల కోసం వసతి సౌకర్యాలు కల్పించే ఉద్దేశంతో నిర్మించబడుతోంది. ఈ భవనం నిర్మాణం పూర్తయిన తర్వాత రోగులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందడంతో పాటు ఆసుపత్రి సేవల విస్తరణకు కూడా దోహదపడనుంది. దాతలు, శ్రేయోభిలాషులు అందిస్తున్న సహకారంతో భవిష్యత్తులో కూడా మరింత విస్తృత స్థాయిలో సేవలు అందిస్తామని తెలియచేసారు. ఈ సందర్భంగా దాతలు ఆసుపత్రి యాజమాన్యం చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తూ, రోగుల సేవల విస్తరణకు తమ సహకారం నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు బి. శ్రీహరి రెడ్డి, శ్రీ భరత్ కుమార్ రెడ్డి, డాక్టర్ రజని, ధర్మేంద్ర జైన్, సుమంత్ కుమార్ రెడ్డి, మాజీ ఛైర్మన్ డాక్టర్ ఏ.వి. సుబ్రహ్మణ్యం, హాస్పిటల్ కోఆర్డినేటర్లు యాలమూరి రంగారావు, కలికి శ్రీహరి రెడ్డి, ఐఆర్‌సీఎస్ జిల్లా శాఖ కోశాధికారి సురేష్ కుమార్ జైన్, మేనేజింగ్ కమిటీ సభ్యులు దాసరి రాజేంద్ర ప్రసాద్, బయ్యా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# సర్కారుబడికి క్యూకడుతున్నారు

**- ఉపాధ్యాయుల ఇంటింటి ప్రచారం**




**కోట, మే 13 ప్రభాతవార్త** ప్రభుత్వ బడా.. అక్కడ పాఠాలు సరిగ్గా చెప్పరు. కూర్చునేందుకు బల్లలు సరిగా ఉండవు. పిల్లలకు చదువు అబ్బదు. కొన్నేళ్ల క్రితం వరకు చాలా మందిలో ఉన్న అభిప్రాయ మిది. ఇప్పుడు ఆ పరిస్థితి మారింది. సర్కారు బడుల్లో పిల్లలను చేర్పించేందుకు తల్లిదండ్రులు వరుసకడుతున్నారు. పాఠశాల విద్యలో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలు, వినూత్నంగా చేపడుతున్న కార్యక్రమాలకు తోడు క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులు చేస్తున్న ప్రచారం సత్ఫలితాలనిస్తోంది. ఐదేళ్లు నిండిన పిల్లలంతా ఒకటో తరగతిలో చేరేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా విద్యాశాఖ సమాచారం సేకరించింది. సచివాలయాల వారీగా లీప్ యాప్ ద్వారా ఆ పరిధిలో పాఠశాల ఉపాధ్యాయుల వద్ద అందుబాటులోని జాబితా తీసుకున్నారు. ఆ చిరునామాల ఆధారంగా ఉపాధ్యాయులు వారి ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ బడి, బోధన, విద్యావిధానంలో వచ్చిన మార్పులు, కల్పిస్తున్న సౌకర్యాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. ఒంటిపూట బడుల ప్రారంభం నుంచి బడి పిలుస్తోంది పేరిట ఈ కార్యక్రమం చేపడుతున్నారు. ఎంఇఒలు, ప్రధానోపాధ్యాయులు సైతం ఉత్సాహంగా పాల్గొని ప్రచారం చేస్తున్నారు. ఈ చర్యలు మంచి ఫలితాలనిస్తున్నాయి. కొన్నిచోట్ల ప్రైవేటు స్కూళ్లలో చదువుతున్న వారు సైతం ప్రభుత్వ బడుల్లో చేరేందుకు ఆసక్తి చూపడం గమనార్హం. గతంతో పోలిస్తే తల్లిదండ్రుల నుంచి స్పందన బాగుందని ఎంఇఒ-1 శిరీష, ఎంఇఒ-2 మస్తానయ్యలు చెప్పారు. ఇప్పటికే కోట మండలంలో కోట, కేశవరం, తిన్నెలపూడి గ్రామాల్లో పిల్లలను చేర్పించారు.

# కల్లూరుపల్లిలో వ్యక్తి ఆత్మహత్య

**నెల్లూరు క్రైం, మే 13, ప్రభాతవార్త:** నెల్లూరు రూరల్ మండలం కల్లూరుపల్లి గ్రామంలో బుధవారం తెల్లవారుజామున ఒక యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. తమిళనాడురాష్ట్రం, తిరువళ్లూరు జిల్లా, వెంగల్ గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం భూబాలన్ (35) పందులను పెంచుకుంటూ జీవనం సాగించేవాడు. అతనికి నాలుగేళ్ల క్రితం తన అక్క కుమార్తె యమునతో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. అయితే, భూబాలన్ కొంతకాలంగా జయంతి అనే మహిళతో సంబంధం పెట్టుకుని, కల్లూరుపల్లి గ్రామంలోని ఒక అద్దె ఇంట్లో ఆమెతో కలిసి నివసిస్తున్నాడు. బుధవారం తెల్లవారు జామున భూబాలన్, జయంతిల మధ్య చిన్నపాటి గొడవ జరిగింది. ఈ గొడవతో తీవ్ర మనస్తాపానికి గురైన భూబాలన్, గదిలోకి వెళ్లి తలుపు వేసుకున్నాడు. అనంతరం అక్కడే ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న మృతుడి అన్న ఢిల్లీ బాబు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటికే భూబాలన్ మృతి చెంది ఉండటంతో, అతను నెల్లూరు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# సీతారామపురం ఎస్ఐగా ఎం.వెంకట రాజేష్



**సీతారామపురం మే 13 ప్రభాతవార్త** సీతారామపురం నూతన ఎస్ఐగా ఎం.వెంకట రాజేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సీతారామపురం మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, అసాంఘిక కార్యక్రమాలకు, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. నూతన ఎస్ఐకి పోలీస్ సిబ్బంది స్వాగతం పలికారు.

# వివాహవేడుకలలో పాల్గొన్న వైసిపి యువనేత



**సీతారామపురం మే 13 ప్రభాతవార్త** మండలంలో బుధవారం జరిగిన పలు వివాహ వేడుకలకు వైసిపి యువనేత చింతంరెడ్డిలోకేష్‌రెడ్డి పాల్గొన్నారు. బసినేనిపల్లి గ్రామంలో ఆకులరవికుమార్ ,మౌనికల వివాహ వేడుకలకు అయ్యవారిపల్లి గ్రామంలో షేక్ రసూల్ వివాహమహోత్స వానికి సింగారెడ్డిపల్లి గ్రామంలో వైసిపి నాయకుడు పోరుమామిళ్ళ దనార్దజన్ కుమారుడు పోరుమామిళ్ల రఘదర్ వివాహ వేడుకకు హాజరై వదువరులను ఆశీర్వ దించాడు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# లారీ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

**వింజమూరు, మే13, ప్రభాతవార్త** వింజమూరు మండల కేంద్రంలోని బంగ్లా సెంటర్‌లో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక యాదవ్ బజార్‌కు చెందిన ముంత మురళి అనే వ్యక్తి రాత్రి సమయంలో బంగ్లా సెంటర్ నాలుగు రోడ్ల కూడలి నుండి తన ఇంటికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో మలుపు వద్దకు రాగానే ఎదురుగా అతి వేగంగా వచ్చిన ఒక లారీ అతడిని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మురళి ఎడమ చేయి విరిగిపోగా, శరీరంపై తీవ్ర గాయాలై రక్తస్రావమైంది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం స్థానిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అందించిన అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం బాధితుడిని నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# కుల వివక్షతో దూషించి ప్రేమజంటను విడదీశారంటూ ఆరోపణలు



**తోటపల్లి గూడూరు, మే 13, ప్రభాతవార్త:** మండలంలోని రావూరువారి కండ్రిగకు చెందిన పాలెపు లోకేష్, వరిగొండ గమల్లపాలెంకు చెందిన లిఖిత ఈనెల 9వ తేదీన పెంచలకోన పుణ్యక్షేత్రంలో కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నారు. ఇరువురూ మేజర్లు కావడంతో, యువతి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీస్ స్టేషన్‌లో జరిగిన మధ్యస్థంలో పెద్దల సమక్షంలో యువతిని యువకుడితో పంపినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే వ్యవహారం ముగిసిందని భావిస్తున్న సమయంలో, మే 12వ తేదీన యువతి కుటుంబీకులు వరిగొండకు చెందిన మట్టి మాఫియా డాన్ అనే వ్యక్తితో కలిసి వచ్చి అబ్బాయి ఇంట్లోకి దౌర్జన్యంగా ప్రవేశించి యువతిని బలవంతంగా తీసుకెళ్లారని బాధిత కుటుంబం ఆరోపించింది. ఈ ఘటనలో మట్టి మాఫియా డాన్ ప్రధాన పాత్ర పోషించాడని, మహిళలపై దాడులకు పాల్పడుతూ బెదిరింపుల వాతావరణం సృష్టించి యువతిని తీసుకెళ్లడంలో ముందుండి వ్యవహరించాడని మీడియా సమావేశంలో తెలిపారు. వరిగొండ గ్రామంలో తన ప్రభావాన్ని ఉపయోగించి కుల వివక్ష భావజాలంతో వ్యవహరిస్తూ దళిత కుటుంబాలను చులకనగా చూసే స్వభావం మట్టి మాఫియా డాన్ కు ఉందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రాజకీయ పార్టీలు అతడిని దూరంగా పెట్టడంతో తన ఉనికిని చాటుకునేందుకు ఈ ప్రేమ వివాహ వ్యవహారంలో జోక్యం చేసుకున్నాడని ఆరోపించారు. ఈ మొత్తం ఘటన కృష్ణపట్నం సీఐ, తోటపల్లి గూడూరు ఎస్సై సమక్షంలో జరిగినప్పటికీ ప్రేమ వివాహం చేసుకున్న యువజంటకు సరైన రక్షణ కల్పించడంలో పోలీసు వ్యవస్థ విఫలమైందని కుటుంబ సభ్యులు విమర్శించారు. కులాంతర వివాహాలను అడ్డుకునేలా కొందరు వ్యక్తులు ప్రభావం చూపడం ప్రమాదకరమని, మట్టి మాఫియా డాన్ పై కఠిన చర్యలు తీసుకుని యువతిని తిరిగి తమ కుటుంబానికి అప్పగించాలని వారు డిమాండ్ చేశారు.

# బడికి ఆహ్వానం కార్యక్రమానికి విశేష స్పందన



**తోటపల్లి గూడూరు, మే 13, ప్రభాతవార్త** మండలం లోని వెంకన్నపాలెంలో బడికి ఆహ్వానం కార్యక్రమం ఘ నంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను పెంపొందించే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్ర మంలో మండల విద్యాశాఖాధికారి ఎస్. వేణుగోపాల్ రెడ్డిపాల్గొని తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల ప్రాధా న్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో మూడు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆ ర్‌పీ మురళి, అంగన్‌వాడీ టీచర్లు, ఐఈఆర్టీ సభ్యురాలు లావణ్య, చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ సభ్యురాలు పద్మావతి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మోడల్ ప్రాథమిక పాఠశాలలో 11 మంది, వెంకన్నపాలెం ఎస్సీ పాఠశాలలో ఒకరు, వెంకన్నపాలెం పీపీ కేంద్రంలో నలుగురు విద్యార్థులు కలిపి మొత్తం 16 మంది కొత్తగా మొదటి తరగతిలో చేరారు. అలాగే ప్రైవేట్ పాఠశాలల్లో చదు వుతున్న ఇద్దరు విద్యార్థులను మోడల్ ప్రాథమిక పాఠశాలలో చేర్పించేందుకు వారి తల్లిదండ్రులు అంగీకార పత్రాలు అందజేసినట్లు అధికారులు తెలిపారు.

# కుక్కలు, కోతుల బెడదతో ప్రజలు బెంబేలు

బిట్రగుంట మే 13 ప్రభాతవార్త బోగోలు మండలం లోని మేజర్ పంచాయతీ లోని బోగోలు, విశ్వనాధరావుపేట పంచాయితీ లలో కుక్కలు, కోతుల బెడతతో ప్రజానీకం బెంబేలు ఎత్తుతున్నారు. ప్రధానంగా రైల్వే స్టేషన్ కు వెళ్లాలన్న, అక్కడినుండి లగేజితో రావాలన్న కోతులు ప్రయాణికులు పైన పడి లగేజీ లాక్కొని గాయపరుస్తున్నాయి. రాత్రుల సమయం లో కుక్కల బెడదఎక్కువ గా ఉంది. ఈ పరిస్థితి బోగోలు, విశ్వనాధరావుపేట పంచాయతీ లో ప్రతి ఏరియా లో ఉంది. వీటిని అరికట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## రావణాసేవ ఉత్సవంలో శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి



**బుచ్చి మే 13 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మం దలంలోని పవిత్రపుణ్య క్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి బ్రహ్మోత్స వా లలో భాగంగా రావణాసేవ ఉత్స వం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామి వారు, అమ్మవారు రావణాసేవ ఉత్స వంలో భక్తుల కుదర్శనమిచ్చారు. పరమేశ్వరుడికి అత్యంత ప్రియ భక్తుడు రావణా బ్రహ్మ ఆయన తన సంగీతంతో పరమేశ్వరుడ్ని మె ప్పించి వరాలు పొందాడు. రావణాబ్రహ్మ వీణ చేత బూని తన పదితలలతో ఉన్న అవతారంలో శ్రీమల్లికార్జునస్వామిని,కామాక్షితాయిని త నపైన మోస్తు భక్తులకు దర్శనమివ్వగా భక్తు లు పరవశించి స్వామి వారిని దర్శించు కు న్నారు.స్వామి వారిని గజమాలలతో అలం కరించారు. గ్రామోత్స వం సమయంలో పెద్ద ఎత్తున బాణాసంచిని కాల్చారు.ఈ కార్యక్ర మానికి ఉభయకర్తలుగా పలగాని సంజీవ కుమార్‌రెడ్డి,పలగాని వైభవ్‌రెడ్డి వ్యవహారించారు. తిరుచా ఉత్స వానికి చేవిరెడ్డి సురేంద్ర,శైలజారెడ్డి వారు వ్యవహారించారు. కార్యక్రమాలను ఆలయ చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, ఆలయ ఇఒ ఆర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి, కమీటి సభ్యులు పర్యవేక్షించారు.

**నేడు వెండి నందిసేవ ఉత్సవం** కామాక్షితాయి బ్రహ్మోత్స వాలలో భాగంగా గురువారం శ్రీమల్లి కార్జు నస్వామి,కామాక్షితాయి వెండినందిసేవ ఉత్స వంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు .అమ్మ వారిని, స్వామి వారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, ఆలయ ఇఒ ఆర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి, కమీటి సభ్యులు పాల్గోన్నారు.

## విడవలూరులో విపిఆర్ నేత్ర సేవలు

### :పేదలకు ఉచిత కంటి పరీక్షలు.. అద్దాల పంపిణీ





**విడవలూరు, మే 13ప్రభాతవార్త:** మండలకేంద్రం లో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, నెల్లూరు పార మెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు ప్రశాంతి రెడ్డి సహకారంతో బుధ వారం విపిఆర్ నేత్ర కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో కార్యక్ర మాలు పూర్తి చేసుకుని చివరిగా విడవలూరు గ్రామంలో నేత్ర శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వెంటనే కంటి అ ద్దాలు అందజేశారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సేవలను వినియోగించుకున్నారు. ఈ సంద ర్భంగా నాయకులు విలేకరులతో మాట్లాడుతూ.. విపిఆర్ నేత్ర బస్సు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు కంటి పరీక్షలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. విపిఆర్ దంపతులు జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. అందులో భాగంగానే నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి నేత్ర బస్సు ను పంపించి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న వేమిరెడ్డి దంపతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలి పారు. కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పూండ్ల అచ్యుత్ రెడ్డి, ఈస్ట్రన్ కాలువ పంపిణీ కమిటీ చైర్మన్ పాశం శ్రీహరి రెడ్డి, మండల ఇన్‌చార్జి అడపాల శ్రీధర్ రెడ్డి, సత్తివోలు సత్యం రెడ్డి, బెజవాడ గోవర్ధన్ రెడ్డి, మల్లేశ్వరి, చెముకుల శ్రీనివాసులు, చలంచర్ల కామేశ్వరమ్మ, నాయకులు, కార్య కర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## నారాయణ హాస్పిటల్‌లో
## మోకాళ్ల నొప్పుల శస్త్రచికిత్సకు ప్రత్యేక ప్యాకేజీ





**నెల్లూరు, మే 13, ప్రభాతవార్త-వైద్యం** మోకాళ్ల నొప్పులు, నడవడంలో ఇబ్బందులు, మెట్లు ఎక్కలేకపోవడం వంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఊరట కలిగించే విధంగా నారాయణ మెడికల్ కాలేజీ హాస్పిటల్‌లోని ఆర్థోపెడిక్స్ విభాగం నందు ప్రత్యేక ప్యాకేజీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో హాస్పిటల్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్ రావులపల్లి మాట్లాడుతూ వయస్సు పెరుగుదల, ఆర్థరైటిస్, జాయింట్లు దెబ్బతినడం వంటి కారణాల వల్ల మోకాళ్ల సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయని, ఈ సమస్యలతో బాధపడుతున్న వారికి ఆధునిక సాంకేతికతతో, అనుభవజ్ఞులైన ఆర్థోపెడిక్ వైద్యుల పర్యవేక్షణలో టోటల్ నీ రీప్లేస్‌మెంట్ సర్జరీలు విజయవంతంగా నిర్వహిస్తున్నామని, ఖరీదైన ఈ సర్జరీలను పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రత్యేక ప్యాకేజీ ద్వారా కేవలం రూ.95,000లకే రూపొందించడం జరిగిందన్నారు. ఈ ప్యాకేజీలో ఆపరేషన్‌కు ముందు అవసరమైన రక్తపరీక్షలు, ఎక్స్ రే, ఈసీజీ పరీక్షలు, అలాగే ఆపరేసన్‌తో పాటు అవసరమైన ఇంప్లాంట్లు, మందులు, అనంతరం రూమ్ ఛార్జీలు మొత్తం కలిపి చాలా తక్కువ ఖర్చుకే అందిస్తున్నామన్నారు. కాబట్టి మోకాళ్ల నొప్పులతో బాధపడే వారు నారాయణ హాస్పిటల్‌లోని ఓపీ బ్లాక్ నందు రెండవ అంతస్తులోని ఆర్థోపెడిక్స్ విభాగంలో సంప్రదించాలని, మరిన్ని వివరాల కొరకు 91543 92476 ఫోన్ నంబరు ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ వైద్య విద్యాసంస్థల కో- ఆర్డినేటర్, ఆర్థోపెడిక్స్ విభాగాధిపతి డాక్టర్ బిజురవీంద్రన్, ఆర్థోపెడిక్ సర్జన్లు డాక్టర్ హరికృష్ణారెడ్డి, డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ కోటేశ్వరరావు, హాస్పిటల్ ఏజీఎం ఏసీ శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకి ధన్యవాదాలు



**కోట, మే 13 ప్రభాతవార్త** కోట మండలం కొత్తపట్నం పంచాయతీ పరిధిలోని గోవిందపల్లి గ్రామంలో ఇంగిలాల ఆదిమూర్తి, కరిముల్లా, మస్తానయ్య, చిన్న వెంకటయ్యలకు చెందిన పశువులు గత ఏడాది విద్యుత్ తీగలు తగిలి మృతిచెందాయి. ఆ మేరకు ఎస్ఐ పవన్ కుమార్, విద్యుత్ శాఖ ఏఇ అనంతరాము సం ఘటన స్థలాన్ని పరిశీలించి బాధితులకు నష్టప రిహారం ఇచ్చేందుకు కృషి చేశారు. ఆ మేరకు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ సంబంధిత అధికారులతో మాట్లాడి ఒక్కొక్కరికి రూ.30 వేలు ఆర్థిక సహా యం అందించినట్లు గూడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వాటంబేడి చెంగ ల్‌రావు చెప్పారు. ఈ సందర్భంగా గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్‌కు చెంగల్‌రావు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అలాగే సహకరించిన అధికారులకు కూడా ధన్యవాదాలు తెలిపారు.

## జడ్పీ ఇన్చార్జి డిప్యూటీ సీఈవోగా విజయకుమార్



**నెల్లూరు కలెక్టరేట్, మే 13, ప్రభాతవార్త** జిల్లా పరిషత్ సీఈఓగా బాధ్యతలు నిర్వహిస్తున్న మోహన్ రావు గుంటూరు డిప్యూటేషన్ పై బదిలీ అయిన విషయం విధేయతమే ఆయన స్థానంలో జిల్లా పరి షత్ డిప్యూటీ సీఈఓగా ఎంవి విజయ్ కుమార్ (ఎఫ్ఏసి) బాధ్యతలు స్వీకరించారు. కావలి డిఎ ల్‌డిఓ గా విధులు నిర్వహిస్తున్న విజయ్ కుమార్ బుధవారం జిల్లా పరిషత్ సీఈఓ శ్రీధర్ రెడ్డిను కలిసి పుష్పగుచ్ఛం అం దించి అభినందనలు తెలియజేశారు.

## 19న గూడూరులో టిడిపి మినీ మహానాడు



**గూడూరు, మే 13, ప్రభాతవార్త** గూడూరులో ఈ నెల 19వ తేదీన ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో నియో జకవర్గ స్థాయి మినీ మహానాడు నిర్వహిస్తున్నట్లు నెల్లూరు జిల్లా గూడూరులోని ఎమ్మె ల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమా వేశంలో టిడిపి సీనియర్ నాయకులు శీలం కిరణ్ కుమార్ వెల్లడించారు. పార్టీ కార్యకర్తలు, నాయ కులు, అనుబంధ సంఘాల సభ్యులు ఈ కార్యక్ర మంలో పాల్గొని స్థానిక సమస్యలపై చర్చించి, వాటి తీర్మానాలను పార్లమెంట్ స్థాయి మహానాడుకు పం పిస్తామని ఆయన తెలిపారు. ఈ నెల 27, 28 తేదీలలో కోవూరులో జరిగే మహా నాడులో ఈ అంశాలను చర్చించి, 29న నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు బిల్లు చెంచు రామయ్య, పులిమి శ్రీనివాసులు, వైఎస్ఆర్, శివ కుమార్, వేముల సునీల్, అబ్దుల్ రహీం, ఇజ్రాయిల్, నాయకులు, పాల్గొన్నారు.

## అదానీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మోటారు స్ప్రేయర్లను పంపిణీ




**ముత్తుకూరు, మే 13, ప్రభాతవార్త** ఆదాని ఫౌం డేషన్ ద్వారా అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ తన కార్పొరేట్ సామాజిక బాధ్యతలో (సిఎ స్ఆర్) భాగంగా బుధవారం కృష్ణపట్నం ఫార్మర్ ప్రొ డ్యూసర్ కంపెనీ లిమిటెడ్‌తో పాటు ముత్తుకురు ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్లో నమోదు చే సుకున్న ప్రగతిశీల, చిన్న, సన్నకారు రైతులకు 7.5 లక్షల రూపాయల విలువైన 30 హోండా మోటారు స్ప్రేయర్లను పంపిణీ చేసారు. ఈ స్ప్రేయర్లను అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ సిఇఒ జగ దీష్ పటేల్ లబ్ధిదారులైన రైతులకు లాంఛనంగా అందజేశారు. ఈ సం దర్భంగా సిఇఒ మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయ దానికి, స్థిం మైన, ప్రభావవంతమైన సిఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా చిన్న, సన్నకారు రైతుల జీవనోపాధికి మ ద్దతు ఇవ్వడానికి కట్టుబడి ఉన్నామని పునరుద్ఘా టించారు. లబ్ధి దారులైన రైతులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. వ్యవసాయ సామర్థం మరియు ఉత్పాదకతను మెరు గుపరచడంలో సహాయపడే సకాలంలో సహకారాన్ని అందిస్తున్న అదానీ ఫౌండేషన్, అదానీ కృష్ణపట్నం పోర్ట్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## పల్లా శ్రీనివాస్‌కు సత్కారం



**ఉదయగిరి, మే13, ప్రభాతవార్త** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్‌ను బుధ వారం మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నెబోయిన చెంచల బాబు యాదవ్ శాలువాతో ఘనంగా సత్కరించారు. కిసాన్ సెజ్ లో జరగనున్న మహానాడు సన్నాహక కమిటీల సమా వేశంలో పాల్గొనేందుకు పల్లా శ్రీనివాస్ నెల్లూరు వచ్చారు. ఆయనను కలిసి చెంచల బాబు యాదవ్ సత్క రించా రు.జిల్లా రాజకీయపరిస్థితులపై కాసేపు చర్చించారు.

## సిబిఎస్ఈ ఫలితాల్లో ఆర్ఎస్ఆర్ స్కూల్ ప్రభంజనం



**కావలి, మే 13 ప్రభాతవార్త :** సిబిఎస్ఈ ఫలితాల్లో కావలి రూరల్ మండలం, గౌరవరం జాతీయ రహదారి పక్కన ఉన్న ఆర్ఎస్ఆర్ ఇంటర్‌నేషనల్ స్కూల్ విద్యార్థిని బత్తిన రమ్యశ్రీ 2026 ఇంటర్‌లో సిబిఎస్ఈ ఫలితాలలో 500/490 మార్కులు సాధించి జిల్లాలో ప్రథమ స్థానం సాధించి అందరి ప్రశంసలు పొందడం జరిగింది. మరియు 100%శాతం మొదటి క్లాసులు 28మందిలో 27 డిస్టెన్షన్లతో ప్రత్యేక ప్రతిభ కనబరచడం ఆర్ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మెన్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపాల్ చంద్రజ్యోతి, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించడం జరిగింది.

## నీట్ .. ఆశలపై నీళ్లు ..విద్యార్థులల్లో ఆందోళన

**కోట,మే 13 ప్రభాతవార్త** రెండేళ్ల .. సుదీర్ఘ చదువు.. కోచింగ్ సెంటర్లకే పరిమితమై ఎన్నో నిద్రలేని రాత్రుల్ల గడిపి నీట్ రాసి హమ్మాయ్యా అంటూ ఉపశమనం పొందే లోపే పిడుగులాంటి వార్త విద్యా ర్థులును నిశ్చేష్టును చేసింది. పరీక్ష రద్దు వార్తతో తమ భవిష్యత్తు ఏమిటిని విద్యార్థులు ఆందోళ నలో పడ్డారు. మళ్లీ పరీక్ష ఎప్పుడు ఉంటుంది.

కోచింగ్ తీసుకోవాలా.. ఇలా పలు విధాలుగా సతమ తమ వుతున్నారు. వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష ( నీట్ ..యూజీ) రద్దు చేస్తూ మంగళవారం ఎన్‌టీఏ అధికారికంగా ప్రకటించడంతో జిల్లాలోని పరిక్ష రాసిన విద్యార్థులల్లో ఆందోళన నెలకొంది. కుటుం భాలకు దూరంగా వసతి గృహాల్లో ఉంటూ ప్రిపేర్ అయ్యి నీట్ రాశామని ఇంతలోనే రద్దు కావడం తమకు ఆశనిపాతంగా మారిందని ఓ విద్యార్ధి వాపో యారు.ఎన్‌టీఏ అజాగ్రత్త,నిర్లక్ష్యం కారణంగా పేపరు లీకేజీ అయిందని వైద్య సంఘాల ప్రతినిధులు మండి పడుతున్నారు.నీట్‌కు తీవ్ర పోటీ నెలకొన డంతో ఎంతో మంది విద్యార్థులు కోచింగ్ సెంటర్లల్లో చది వి సిద్ధమయ్యారు. సరైన వసతులు లేకున్నా.. భోజనం లేకున్నా ఎంబీబీఎస్ కల నెరవేర్చుకోవాలని పట్టుదలతో చదివారు.ఇటీవల నీట్ ముగియడంతో కోచింగ్ సెంటర్ల నుంచి విద్యార్థులు ఇంటి బాట పట్టారు. తాజాగా పరీక్ష రద్దు వార్త వారి ఆశలపై నీళ్లు చల్లినట్లైంది.

## ఒంటెవాహనంపైన దర్శనమిచ్చిన అభయాంజనేయస్వామి



**సంగం మే 13 ప్రభాతవార్త** సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలో హనుమజ్జయంతి సం దర్భంగా ఆత్మారామస్వామిసన్నిధిలో కొలువైఉన్న ఆంజనేయస్వామి వారికి ప్రత్యేకాభిషేకాలు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామి వారిని పరిమళ పుష్పలతో అలంకరించి ఒంటె వాహనంపైన గ్రామోత్స వం నిర్వహించారు. మేళతాళాల నడుమ, బాణాసంచా కాలుస్తు స్వామి వారి గ్రామోత్స వం కన్నుల పండుగగా సాగింది. మహిళలు పెద్దఎత్తున స్వామి వారికి నైవేద్యాలు సమర్పించారు. ఈకా ర్యక్రమంలో ప్రత్యేకంగా బంటెను తీసుకొని వచ్చి గ్రామంలో స్వామి వెంట తిప్పడం జరిగింది. ప్రజలు ఒంటెని దర్శించుకొన్నారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా జగన్నాధం వెంకటేశ్వర్లు, జగన్నాధం ఏడుకొండలు, జగన్నాధం వెంకట నరసయ్య,కు టుంబసభ్యులు, జగన్నాధం వెం కట చలపతి, జగన్నా ధం వెంకట భాను ప్రకాష్ వ్యవహారించారు.



## వింజమూరులో ఘోర ప్రమాదం
## - ట్రాక్టర్ ఢీకొని ఐదేళ్ల బాలుడు అక్కడికక్కడే మృతి

**వింజమూరు, మే 13, ప్రభాతవార్త** వింజమూరు హైవే రోడ్డుపై బుధవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మొక్కజొన్న లోడ్‌తో ఉన్న ఒక ట్రాక్టర్ డోర్ బలంగా తగలడంతో ఐదేళ్ల బాలుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. వివరాల్లోకి వెళ్తే.. ఉదయగిరి మండల ఆర్లపడియ గ్రామానికి చెందిన సునీల్, సుజాత దంపతులు వింజమూరు పోస్టాఫీసు వీధిలో నివాసం ఉంటున్నారు. సునీల్ ప్రస్తుతం దుత్తలూరు మండలం నరవాడ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. బుధవారం సాయంత్రం ఆయన తన విధులు ముగించుకుని వింజమూరుకు వచ్చారు. అనంతరం తన ఐదేళ్ల కుమారుడు శ్రేయన్‌తో కలిసి స్కూటీపై ఎస్వీ కళ్యాణ మండపం వైపు బయలుదేరారు. ఈ క్రమంలో పీఎస్ఆర్ దాబా ఎదురుగా హైవే రోడ్డుపై మొక్కజొన్న లోడ్‌తో ఉన్న ఒక ట్రాక్టర్ డోర్లు తీసి నిలిపి ఉంచారు. ఆ విషయాన్ని గమనించని సునీల్ ట్రాక్టర్ దగ్గరకు రాగానే ప్రమాదాన్ని గుర్తించి స్కూటీన్ని తప్పించడానికి ప్రయత్నించారు.

అయితే అప్పటికే తెరిచి ఉన్న ట్రాక్టర్ డోర్ స్కూటీ ముందు కూర్చుని ఉన్న బాలుడు శ్రేయన్ కనుబొమ్మ(కణత) భాగానికి బలంగా తగిలింది. దీంతో బాలుడు పెద్దగా కేక వేసి, తండ్రితో కలిసి కింద పడిపోయాడు. రోడ్డుపై వెళ్తున్న స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. బాలుడిని వింజమూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించగా, అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. తన బిడ్డ మరణించిన విషయం తెలియని తల్లి సుజాత.. నా బిడ్డకు వైద్యం అందించండి కాపాడండి అంటూ ఆసుపత్రి బయట రోధిస్తున్న తీరు అక్కడి వారిని తీవ్రంగా కలచివేసింది. గతంలో సునీల్ వింజమూరు సచివాలయం-2లో డిజిటల్ అసిస్టెంట్‌గా పని చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో, తోటి ఉద్యోగులతో ఎంతో మర్యాదగా ఉంటూ అందరి మన్న నలు పొందారు. సునీల్ ఏకైక కుమారుడు మృతి చెందాడనే విషయం తెలుసుకున్న తోటి సచివాలయ ఉద్యోగులు, స్నేహితులు పెద్ద ఎత్తున ఆసుపత్రికి చేరుకుని కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నెల్లూరులో మహానాడు పండుగ..
## అంగరంగ వైభవంగా ఏర్పాట్లు

### : హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్య




**కొడవలూరు, మే 13 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ వార్షిక పండుగ మహానాడుకు నెల్లూరు జిల్లా వేదిక కావడం నిజంగా ఒక మంచి పరిణామమని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. నెల్లూరులో మహానాడు నిర్వహణను ఎప్పుడెప్పుడు చేద్దామా అని జిల్లా నాయకులు ఎంతో ఉత్సాహంగా ముందుకు రావడంతో పాటు, ఏర్పాట్లు కూడా చాలా ఘనంగా చేయడానికి అందరూ సమాయత్త మయ్యారని ఆమె పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలందరూ ఎంతో ఉత్సాహంగా ఎదురు చూస్తున్న తరుణం ఆసన్నమైందని తెలిపారు. ఈ మేరకు నెల్లూరు ప్రాంగణంలో మహానాడును విజయ వంతం చేసేందుకు అనేక కమిటీలను ఏర్పాటు చేశామని, ఆయా కమిటీల బాధ్యతలు, వారు చేయాల్సిన పనుల వివరాలపై ఇప్పటికే సుదీర్ఘంగా చర్చించినట్లు వెల్లడించారు. మహానుభావుడు నందమూరి తారక రామారావు స్థాపించిన పార్టీని అప్పటి నుంచి ఇప్పటివరకు చంద్రబాబు నాయుడు తన భుజాన మోస్తూ ముందుకు నడిపిస్తున్నారని కొనియాడారు. నూతనంగా జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్గా ఎన్నికైన నారా లోకేష్ ఆధ్వర్యంలో జరగబోతున్న మొట్టమొదటి మహానాడు ఇదేనని, దీనిని ప్రతి ఒక్క కార్యకర్తకు గుర్తుండిపోయేలా అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రతి కార్యకర్త ఎంతో కృషి చేస్తున్నారని,అందరి సహాయ సహకారాలతో ఈకార్యక్రమం దిగ్విజయంగా పూర్తి కావాలని ఆకాంక్షిం చారు.ఈవేడుకలో కార్యకర్తలందరూ పాల్గోనాలని హోం శాఖ మంత్రి అనిత పిలుపునిచ్చారు.